గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము

భారత వాతావరణ సంస్థ

ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం

లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

వాతావరణ సూచన : 19-07-2022

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2022-07-19 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2022-07-20 | 2022-07-21 | 2022-07-22 | 2022-07-23 | 2022-07-24 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 8.0 | 8.0 | 2.0 | 8.0 | 6.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 32.4 | 32.8 | 33.4 | 33.6 | 34.4 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 23.6 | 23.5 | 24.4 | 24.2 | 24.3 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 74 | 75 | 72 | 69 | 70 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 73 | 68 | 62 | 66 | 67 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 5.0 | 10.0 | 8.0 | 8.0 | 7.0 |
| గాలి దిశ (డిగ్రీ) | 260 | 260 | 270 | 270 | 290 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 6 | 7 | 7 | 6 | 6 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో ఆకాశం మేఘావృతమై వుండి అక్కడక్కడ తేలికపాటి జల్లులు కురిసే అవకాశం వుంది. గరిష్ఠ ఉష్ణోగ్రత 32-34 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 23-24 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

మొలకెత్తుటకు సరిపడు తేమ లేనప్పుడు పంట విత్తిన రైతులు ఒక తడిని ఇచ్చి పంటను కాపాడుకోవాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

తక్కువ మొత్తంలో అక్కడక్కడా కురిసిన వర్షాల వలన కలుపు తీవ్రత వుండి రసం పీల్చే పురుగులు ఆశించే అవకాశం వున్నది.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వరి | • ప్రస్తుతం పిలక దశలో వున్న వరిలో ఆకుముడత మరియు కాండం తొలుచు పురుగు ఆశించే అవకాశం వుంది. నివారణగ కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రా. / లీటరు నీటికి చొప్పున కలిపి పంటపై పిచికారి చేసుకోవాలి. |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వేరుశనగ | • వర్షాధారంగా వేరుశనగ విత్తదలచుకున్న రైతులు తప్పనిసరిగా రాక్సిల్ 1 గ్రా./కిలో విత్తనానికి చొప్పున విత్తన శుద్ధి చేసి విత్తుకోవాలి.తప్పనిసరిగా చదరపు మీటరుకు 33 మొక్కలు పడేలా విత్తుకోవాలి.రక్షక పంటగా పొలం చుట్టూ 5-6 వరుసలలో జొన్న గాని సజ్జ గని విధిగా వేసుకోవాలి. దీనివలన వైరస్ తెగుళ్ళను వ్యాపింపజేసే కీటకాలను పంట మీదకు రాకుండా అరికట్టవచ్చు. • పొడి వాతావరణం మరియు అధిక వేగంతో వీచే గాలులకు వేరుశనగ పంట వడబారి రసం పీల్చు పురుగులు ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా అంతర్వాహిక కీటక నాశినులైన మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. (లేక) ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ. (లేక) అసిఫేట్ 1.5 గ్రా. /లీ. నీటికి చొ.న కలిపి పిచికారి చేసుకోవాలి. |
| మైజ్ | • ప్రస్తుత వాతావరణంలో ఎదిగే దశలో వున్న మొక్కజొన్నలో కత్తెర పురుగు ఆశించడానికి అవకాశం వుంది. నివారణగా వేప గింజల కషాయం @ 5% పిచికారి చేసుకోవాలి (లేక) ఫిరమోన్ ఎరలు ఎకరాకు 10-15 చొ.న. అమర్చుకోవాలి. ఎరలకు ఆకర్షించబడిన లార్వాలను నాశనం చేయాలి. • గొంగళి పురుగుల ఉధృతి ఎక్కువగా వుంటే నివారణగా లార్విన్ 1 గ్రా. / లీ. నీటికి చొ.న. పిచికారి చేయాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| వంకాయలు | వంగ, బెండ వంటి కూరగాయ పంటలలో కాండం మరియు కాయ తొలుచు పురుగు ఆశించి నష్ట పరిచే అవకాశం వుంది. నివారణకు క్వినాల్ఫాస్ 2 మి.లీ. (లేక) మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. (లేక) క్లోరిపైరిఫాస్ 2 మి.లీ./లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. |
| టమోటా | ప్రస్తుతం టమోటాలో ఎండు మరియు వడలు తెగులు ఆశించి నష్ట పరిచే అవకాశం వుంది. నివారణగా మాంకోజెబ్ 3 గ్రా. /లీ. నీటికి చొప్పున పిచికారి చేసుకోవాలి. |